# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 55 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ బంద్‌కు మద్దతు తెలపాలని బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, జాజులా శ్రీనివాస్‌గౌడ్ గురువారం గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు అనేది తమ పార్టీ ఎజెండా అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీసీ జేఏసీ బంద్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తారని తెలిపారు. కాగా బీసీ సంఘాల బంద్‌కు ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీ మద్దతు ఇచ్చాయి.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై

# హైకోర్టు కీలక ఉత్తర్వులు




**ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ పిటిషన్**

**పిటిషన్‌ను పరిశీలిస్తున్నట్లు ఈసీ చెప్పిందన్న హైకోర్టు**

**అందుకే ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు**

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణు ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. పిటిషనర్ల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధం లేని 12 వేలకు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని అన్నారు.

ఎన్నికల కమిషన్ తరపున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని, కానీ అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలియజేశారు. నోటిఫికేషన్ ..మిగతా 2లో




### బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి

# దక్కని ఊరట

**స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ**

**పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన**

**హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం**

**50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య**

**ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ**

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ..మిగతా 2లో

### జిఎస్టీ సంస్కరణలతో

# పేదలకు మేలు



**ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి**

**డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం**

**ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం**

**గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది**

**చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం**

**కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం**

కర్నూలు, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు ..మిగతా 2లో




### శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన

# బంగారం పట్టివేత

**కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్‌కు వచ్చిన ప్రయాణికుడు**

**డీఆర్ఐ అధికారుల తనిఖీల్లో 7 బంగారు కడ్డీలు గుర్తింపు**

**1.8 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీల విలువ రూ. 2.37 కోట్లు ఉంటుందని అంచనా**

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ చేరుకున్న ఒక ప్రయాణికుడిని డీఆర్ఐ అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 7 బంగారు కడ్డీలు లభ్యమయ్యాయి. సుమారు 1.8 కిలోల బరువున్న ఈ బంగారు కడ్డీల విలువ సుమారు రూ. 2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు ..మిగతా 2లో



### శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను

# దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వదించిన పండితులు**

శ్రీశైలం, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను ..మిగతా 2లో

# స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనపై కేబినెట్ కీలక నిర్ణయం

**సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం**

**బీసీ రిజర్వేషన్ల అంశంలో తదుపరి కార్యాచరణపై చర్చ**

**న్యాయనిపుణుల అభిప్రాయాలతో రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**




హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం)

డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశంలో తదుపరి కార్యాచరణపై చర్చ జరిగింది. సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై చర్చించారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. న్యాయ నిపుణుల అభిప్రాయాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ..మిగతా 2లో

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని



మొదటి పేజీ తరువాయి...

ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.



## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను
# దర్శించుకున్న మోడీ

మొదటి పేజీ తరువాయి...

దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన
# బంగారం పట్టివేత

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణికుడి నుంచి స్వాధీనం చేసుకున్న వాటిలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 5 బంగారు బిస్కట్లు, రెండు కట్ పీసులు ఉన్నాయి. అధికారులకు అనుమానం రాకుండా వాటిని లగేజీ డోర్ మెటాలిక్ లాక్‌లో కొంత భాగాన్ని, అలాగే పొద్దు తిరుగుడు గింజలు ఉన్న ప్లాస్టిక్ పౌచ్‌లో మరికొంత బంగారాన్ని దాచి తరలించే ప్రయత్నం చేశాడు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు

మొదటి పేజీ తరువాయి...

విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సమయంలో పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుబట్టారు. కాబట్టి ఆ పిటిషన్ విచారణార్హం కాదని కోర్టుకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్లపై విచారణ ముగించినట్లు తెలిపింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ తెలిపినందున ప్రత్యేక ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది.




## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనపై
# కేబినెట్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించినట్టు సమాచారం. ఈ సమావేశానికి కొండా సురేఖ మినహా మిగిలిన మంత్రులందరూ హాజరయ్యారు. పలు అంశాలపై చర్చించారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో వెల్లండించారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం : పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50 % సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించిందని, నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించామని, కేంద్రం కొనుగోలు చేసినా, చేయకపోయినా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజాపాలనకు రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ వేశామని తెలిపారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించామని, మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వివరించారు. 5,566 కి.మీ ఆర్‌అండ్‌బీ రోడ్లను రూ.10,547 కోట్లతో హెమ్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. కృష్ణా- వికారాబాద్ రైలుమార్గం కోసం భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయం భరించేందుకు కేబినెట్ తీర్మానించిందని అన్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్‌యార్డ్‌కు భూ కేటాయింపు నిర్ణయించామని, ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి రక్షణశాఖ భూములకు ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ టీకప్పులో తుపాన్ లాంటిదని మంత్రి పొంగులేటి అన్నారు. సురేఖ ఎపిసోడ్‌ను కొందరు సముద్రంలో తుపానులా సృష్టించారని, త్వరలోనే అన్ని సర్దుకుంటాయని తెలిపారు.

## ఈనెల 18న బీసీ ఉద్యమకారులు తలపెట్టిన బంద్‌కు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మద్దతు

### పార్టీ రాష్ట్ర కమిటీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(నమస్తే ఉదయం): రాష్ట్రంలో బీసీ వర్గాలకు.42 శాతం . స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి. ఆమోదిం చని వైఖరిని నిరసిస్తూ జీవో నెంబర్: 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతి రేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చాయి. ఈ యొక్క బందును రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వర్తక వాణిజ్య రంగాల యజమాను లు మరియు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. 42 శాతం రాజకీయ రిజర్వే షన్ల కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమా లన్నింటికీ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ బంద్ ను విజయ వంతం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.



## వాలీబాల్ అండర్ 14 జోనల్ స్థాయికి ఎంపికైన ఎస్సీ వసతి గృహ విద్యార్థులు

కొత్తకోట,అక్టోబర్ 16( నమస్తే ఉదయం) వనపర్తి జిల్లాలో బుధవారం జరిగిన అండర్ 14 వాలీబాల్ మండల స్థాయి క్రీడా పోటీల్లోలో కొత్తకోట మండల ఎస్సీ వసతి గృహ విద్యార్థులు పాల్గొని పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి వనపర్తి విద్యార్థులపై విజయం సాధించి మొదటి బహుమతి గెలుపొందారు. గెలుపొందిన వారిలో భాను,గణేష్, రాము జోనల్ స్థాయికి ఎంపిక అయ్యారని తెలియజేశారు.వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్.సంతోష్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

### బీసీటీఏ జిల్లా అధ్యక్షుడు బి.కె వెంకటేష్

### 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 18న రాష్ట్ర బంద్ కు బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతును ఇస్తుంది అని బీసీటీఏ జిల్లా అధ్యక్షుడు బి.కె వెంకటేష్, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్‌పై పోరాటం ముమ్మరమవుతోంది. ఎన్నికల ప్రకటన అనంతరం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆదేశాలు సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పేర్కొన్న నేపథ్యంలో, బీసీ ఐకాస పిలుపుతో ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించబడుతుంది. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ %-% "బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమం కేవలం ఒక ప్రాంతానికి లేదా పార్టీకి సంబంధించినది కాదు అని ఇది ప్రతి బీసీ వర్గానికి సంబంధించిన న్యాయమైన హక్కు కోసం సాగుతున్న పోరాటం అని అన్నారు. 42% రిజర్వేషన్లు సాధించే వరకు మా ఉద్యమం ఆగదు," అని తెలిపారు.



ఐకేపీ వరి ధాన్యం కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించినన ఏఎంసి చైర్మన్ శివరాజ్ యాదవ్

## ప్రజా ప్రభుత్వమే రైతులకు అండగా ఉంటుందని రైతులకు మద్దతు ధరలు పెంచడం
# ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం

### ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(నమస్తే ఉదయం): ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలంలో వెంకిర్యాల, గాను పహాడ్, ఎర్ర గొల్ల పహాడ్, ఎర్రకుంటతండా, వడ్లకొండ పెద్ద పహాడ్ గ్రామాలలో పిఎసిఎస్ మరియు ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమే రైతులకు అండగా ఉంటుందని రైతులకు మద్దతు ధరలు పెంచడం ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయంమన్నారు. ఈ కార్యక్రమం లో జనగామ, చిటకోడూరు పాక్స్ చైర్మన్ లు నిమ్మతి మహేందర్ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, పర్ష సిద్దేశ్, పాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, ఏపీఎం శంకరయ్య, సీఈఓ రామ్మోహన్, భాస్కర్ రెడ్డి, ఎఈఓ ప్రవళిక, అనిల్,కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, శివరాత్రి కుమార్, జనార్ధన్ రెడ్డి, మిద్దెపక సిద్దులు, ప్రభాకర్, గాజే అనిల్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, ముక్కెర యాదగిరి,జడల మల్లేష్, దండెబోయిన ధర్మేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్,రాజు, అరవింద్ , శ్రీను మరియు వివిధ గ్రామాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

మొదటి పేజీ తరువాయి...

వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# మల్కాజ్గిరి సర్కిల్ 28 టౌన్ ప్లానింగ్‌లో యదేచ్ఛగా అక్రమ అనుమతులు

**సర్కిల్‌లో చక్రం తిప్పుతున్న సెక్షన్ ఆఫీసర్ సంగీత ప్రైవేటు వ్యక్తి**

**రవికాసులు కురిపిస్తే వారం రోజుల్లో అనుమతులు**

**సర్కిల్ పరిధిలో కమర్షియల్ భవనాలలో అక్రమంగా సెల్లార్ల నిర్మాణం చూసి చూడనట్టుగా అధికారులు మొద్దు నిద్ర**

**లక్షల్లో లంచాలు పాత భవనాల పై కొత్త నిర్మాణాలు**




నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం

మల్కాజ్గిరి, అక్టోబర్ 17 (నమస్తే ఉదయం): హైదరాబాద్ నగర అభివృద్ధికి కీలకమైన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం మల్కాజ్గిరి సర్కిల్ 28 లో చట్టవిరుద్ధంగా అధికారులు భవనాలకు అనుమతులు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు సామాన్య ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్కిల్ పరిధిలో క్రమబద్ధతకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతుండగా, టౌన్ ప్లానింగ్ విభాగం సెక్షన్ ఆఫీసర్ సంగీత మరియు పర్సనల్ వ్యక్తి రవి అన్ని తానై ఏదేచ్ఛగా అక్రమ భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముందుగా కాసులు ముట్ట చెప్పిన వారికి కేవలం వారం రోజుల పరిధిలో నిర్మాణ అనుమతుల మంజూరు చేయడం గమనార్హం, సామాన్య ప్రజలకు మాత్రం భవన నిర్మాణ అనుమతుల మంజూరు అంత సులభంగా లభించకపోగా, అనేక నియమ నిబంధనలు పాటించడం లేదంటూ చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

కాకతీయ నగర్ సర్వే నంబర్ 289,290 వక్ఫ్ బోర్డు స్థలంలో అక్రమంగా భవన నిర్మాణ అనుమతులు జారీ

ఓల్డ్ నేరెడ్మెట్ ZPHS పాఠశాల ఎదురుగా మెయిన్ రోడ్‌లో సర్వే నెంబర్ లేకుండా బహుళ అంతస్తుల భవనానికి నిబంధనలకు విరుద్ధంగా దినకర్ నగర్ కాలనీ పేరు తప్పుగా నమోదు చేసి (Door no# 29-495) అనుమతులు జారీ. Letter no # 469549/GHMC/0259/2025



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
BuildNow
BUILDING PERMIT ORDER AND WORK COMMENCEMENT LETTER
To,
Sri VENKANNA PORALLY
S/o PAPAIAH
H.NO.29-153/91 PART, KAKTIYA NAGAR, NEREDMET TELANGANA
Dear Sir/Madam,
Sub: Greater Hyderabad Municipal Corporation - Proposed Construction of Individual Residential Building consisting of Ground Floor + 1 Upper Floor, to an extent of 94.64 Sq mt, situated at Plot No: 91 PART, H.NO.29-153/91 PART, Locality: NEREDMET, Survey No: 289 AND 290, Village Malkajgiri, Malkajgiri Circle 28, Secunderabad Zone, Malkajgiri Mandal, Medchal - Malkajgiri District - Building Permit Order and Work Commencement Letter - Reg.
Ref: 1. Your Building Application File No: 005979/GHMC/02468/IABP/C28/2025 dated: 26/06/2025.
2. Post verification dt 08/07/2025
With reference to subject cited, it is to inform that You have obtained provisional building permission for construction of Individual Residential Building consisting of Ground Floor + 1 Upper Floor, to an extent of 94.64 Sq mt, situated at Plot No: 91 PART, H.NO.29-153/91 PART, NEREDMET Locality, Survey No: 289 AND 290, Village Malkajgiri, Malkajgiri Mandal, Medchal - Malkajgiri District, Instant Approval based on the self certification submitted by you and the authority has conducted the Post verification as per GHMC TG-bPASS Act. It is observed that the provisional building permission obtained by you is found correct and you can proceed with the construction subject to the following conditions:
1. If the abutting road width is less than 30 feet (9.00 Mts.), 15 feet (4.5 Mts.) from the center of the existing road has to be left for road widening in addition to front setback as per rule 4 (a) of G.O. Ms. No. 168 MA dt:07-04-2012 or required area affected under Master Plan road.
2. The built up area shall be limited to the remaining plot area after leaving the road affected area and all sides setbacks.
DETAILS OF PERMISSION SANCTIONED
Extent of Plot (Sq mt) 100.32

సర్వే నంబర్ లేకుండా అనుమతి పత్రం

సర్కిల్ పరిధిలో అక్రమ భవన నిర్మాణ అనుమతుల మంజూరు పై సాక్షాధారాలతో టౌన్ ప్లానింగ్ ఏసిపి వి బి శ్రీనివాసరావు నీ, సెక్షన్ ఆఫీసర్ సంగీత నీ వివరణ కోరగా, పొంతన లేని సమాధానం చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అన్ని అనుమతులు నియమాల ప్రకారం జారీ అవుతున్నాయి అని చెబుతున్నా, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా కనిపిస్తుంది. ఏదో వార్తల్లో కథనాలు వచ్చినప్పుడుఅధికారులు మాత్రం తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారుఇదంతా గమనిస్తే అక్రమ అనుమతులకు ప్రతి అధికారికి ఎంత వాటా ముడుతుందో ప్రజలే అర్థం చేసుకోవాలి

వక్ఫ్ బోర్డు సర్వే నెంబర్ 289,290 కి చెందిన స్థలంలో టౌన్ ప్లానింగ్ విభాగం మంజూరు చేసిన అనుమతుల విషయం మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ నీ సంప్రదించగా కాకతీయ నగర్ లోని సర్వే నెంబర్ 289,290 వక్ఫ్ బోర్డుకు చెందిన ఈ స్థలం "ప్రొహిబిటెడ్ ల్యాండ్" అని అధికారికంగా ధ్రువీకరించడం జరిగింది.

సర్కిల్ పరిధిలో పెరుగుతున్న అనధికారిక భవనాలు, ఇవన్నీ పట్టణ పాలనలో లోపాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కావాలంటే జీహెచ్ఎంసీ వ్యవస్థ పారదర్శకత తీసుకోవడం అత్యవసరం. ప్రతి అనుమతి డిజిటల్ మార్కింగ్ సిస్టం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండాలి. అంతర్గత విచారణ యంత్రాంగం బలపరచాలి, అక్రమ అనుమతులు జారీ చేసిన అధికారులుపై కఠిన చర్యలు తప్పనిసరి చేయాలి.అని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.



జిన్నింగ్ మిల్ వ్యాపారులు, సీసీఐ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## సీసీఐకె నేరుగా పత్తి విక్రయించండి

**కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి**

**రైతులు మద్దతు ధర పొందండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(నమస్తే ఉదయం): పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బె న్న లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జిన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు. మొత్తం జిల్లా లో 15 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.అతి త్వరగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ప్లాన్ చేయాలన్నారు.ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు, ఏఎంసి లాల వారీగా లోకల్ కమిటీలను నియమించి. ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు.లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు.సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝూన్సీ, ఎన్పిడిసిఎల్ డిఈ గణేష్, ట్రాన్స్పోర్ట్,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి కాటన్ పర్చేసింగ్ అధికారులు లు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, జనగాం, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులుజీవన్ కుమార్, భాస్కర్, జిన్నింగ్ మిల్ యజమానులు పాల్గొన్నారు



జిల్లా ఎస్ పీ శ్రీనివాసరావును కలిసిన కాటన్ సీడ్ అసోసియేషన్ ప్రతినిధులు

## ప్రత్తి రైతులకు బకాయిలు తక్షణమే పంపిణీ చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా సీడ్ మెన్ అసోసియేషన్ సభ్యులు గురువారం జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ , జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ టి. శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి గాను సీడ్ ప్రత్తి రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, అలాగే రాబోయే 2025-26 పంట సంవత్సరానికి రైతు-ఆర్గనైజర్-కంపెనీ మధ్య త్రైపాక్షిక ఒప్పందం తప్పనిసరిగా కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.జిల్లాలో సీడ్ ఉత్పత్తి వ్యవస్థ పారదర్శకంగా ఉండేందుకు, రైతులకు సమయానికి చెల్లింపులు జరగేందుకు, కంపెనీలపై బాధ్యతా వ్యవస్థను మరింత బలపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు.



కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేస్తున్న కాటన్ సీడ్ అసోసియేషన్ ప్రతినిధులు



వైద్య అధికారులతో సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రభుత్వ హాస్పిటల్‌లోనే డెలివరీ కావాలి

**వైద్య అధికారుల పని తీరు మెరుగు పడాలి**

**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(నమస్తే ఉదయం): ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని,దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవాలాందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.వైద్య సేవలకు సంబందించిన వివిధ అంశాల మీద పీహెచ్ సి ల వారీగా. జిల్లా వైద్య అధికారి, అన్ని పీహెచ్ సి ల మెడికల్ అధికారులు, సూపరవైజర్ లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని.దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సేవల విషయం లో మెడికల్ అధికారులు బాధ్యత యుతం గా పని చేయాలన్నారు.కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి లలో అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు. అందుకు తగ్గట్టు గా డాక్టర్ లు తమ విధులను నిర్వర్తించాలన్నారు. ప్రసవాలు కేవలం ప్రభుత్వ ఆసుపత్రి లోనే జరగాలని.. క్లస్టర్ లెవల్ సమీక్షా సమావేశాలు నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. మాతృ ఆరోగ్యం ఒ పోషణ కార్యక్రమం (ఎంఎచ్ఎన్), క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు మరియు స్ట్రోక్ నివారణ మరియు నియంత్రణ జాతీయ కార్యక్రమం (ఎన్పిసిడిసిఎస్), బాల ఆరోగ్యం మరియు టీకా కార్యక్రమం, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్టిఈపి), వెక్టార్ బోర్న్ వ్యాధి నియంత్రణ కార్యక్రమం (ఎన్విబిడిసిపి), సీజనల్ వ్యాధులు తదితర కార్యక్రమాల పురోగతి ని కలెక్టర్ ప్రతీ పీహెచ్ సి మెడికల్ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణను మరింత బలపరచాలని, నివేదికల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచాలని, అన్ని ఆరోగ్య సూచికలను సమయానికి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంపుపై దృష్టి సారించాలని, ప్రసవాలు జరపని వైద్యాధికారులపై శూన్య సహనం (జీరో టాలేరన్స్) విధించాలని, అలాగే తీవ్ర, మధ్యస్థ పోషకాహార లోపం (సామ్/మామ్) ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరిచిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లా లో వైరల్, డెంగ్యూ జ్వరాలు ప్రబల కాకుండా తగు చర్యలు తీసుకోవాలని... ఫీవర్ సర్వే ను నవంబర్ 15 వరకు కొనసాగించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ రీసెడెన్షియల్ విద్య సంస్థ లలో చదువుతున్న ప్రతీ విద్యార్థి కి ఇచ్చిన హెల్త్ కార్డు లో ఉన్న పరీక్ష లను నెలరోజులో పూర్తి చేయాలన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువు తో పాటు వారి ఆరోగ్యన్ని కూడా కాపాడలిసిన అవసరం మెడికల్ అధికారుల మీద ఉందని గమనించాలన్నారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డాక్టర్ కె.మల్లిఖార్జున రావు, ప్రోగ్రాం అధికారులు, పీహెచ్ సి, ఆర్బిఎస్కె వైద్యాధికారులు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఇతర జిల్లా ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు.

## 'రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు'



కేటిదొడ్డి, అక్టోబర్ 17(నమస్తే ఉదయం)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొందాలని కేటి దొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-2026 సంవత్సరానికి రైతులకు రాయితీలో వ్యవసాయ పనిముట్లు అందించనున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు సన్న చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వనుండగా, జనరల్ కేటగిరీ రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తించనున్నట్లు తెలిపారు. మండలానికి రోటోవేటర్, కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్లు, పవర్ వీడర్, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, బండ్ ఫార్మర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్లు, బ్యాటరి స్ప్రేయర్లు కేటాయించినట్లు వెల్లడించారు. వ్యవసాయ పనిముట్లు రాయితీలపై పొందుటకు రైతులు ఈ నెల 22వ తేదీ లోపులో సంబంధిత క్లస్టర్ పరిధిలోని ఏఈఓలకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. దరఖాస్తుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, పాస్ ఫోటోలు జతపరచాలని, ట్రాక్టర్‌కు సంబంధించిన పనిముట్లు పొందేవారు వ్యవసాయ ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్ జతపరచాలని, పూర్తి వివరాలకు ఎంఏఓ నంబర్ 8977745685 ను సంప్రదించాలని పేర్కొన్నారు.. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా, మండల స్థాయి కమిటీల ద్వారా అర్హులైన రైతులను గుర్తించి పరిక రాలు అందిస్తామన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

**నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి**

**బ్రిక్స్, సిమెంట్,యూనిట్స్ ఏర్పాటు కి స్వయం సహాయక సభ్యులకు రుణ మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16(నమస్తే ఉదయం): దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మీద హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దశల వారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి.. లబ్ధిదారులకు బిల్లు లు వచ్చేలా అధికారులు కృషి చేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో... మరుగు దొడ్లు నిర్మించుటకు లబ్ధిదారులకి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు. డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు బ్రిక్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు కి రుణలని అందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితా ను గ్రామ స్థాయి లో... పరిశీలన అధికారులని నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణం గా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు



తమ వ్యవసాయ భూముల వద్ద ఆందోళన చేస్తున్న మల్లంపల్లి రైతులు

## దేవాదుల ప్రాజెక్ట్ కాలువ మా భూముల నుండి తీసుకెళ్లొద్దు

**తమ వ్యవసాయ భూమల వద్ద మల్లంపల్లి రైతుల ఆందోళన**

**బలవంతంగా కాలువను తీస్తే చావే మాకు శరణ్యం**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం) : జిల్లాలోని పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ పరిదిలో 37 మంది రైతుల నుండి 15.055 ఎకరాల సారవంత మైన భూమిని, ప్రభుత్వం వ్యసాయ భూములకు సాగు నీరు అందించుట గాను దేవాదుల ప్రాజెక్టులో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి ) భాగంగా 3 ఆర్అఫ్ 7 ఎల్ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ నష్కల్ మెయిన్ కాలువకు బలవంతంగా భూములను లాక్కునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మల్లంపల్లి రైతులు గురువారం తమ వ్యవసాయ భూముల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ కాలువ మా భూముల నుండి తీసుకెళ్లొద్దని, మేమంతా పేద మధ్య తరగతి రైతులమని, మాకు తలా ఒక ఎకరం, రెండు ఎకరాల భూములు మాత్రమే ఉన్నాయని, వాటి నుండి కాలువ పోతో మా భూమి నాలుగైదు ముక్కలుగా అవుతుందని, వ్యవసాయం చేయడానికి వీలుకాదని, తరువాత వ్యవసాయ భూమి బీడు భూములుగా మారుతాయ న్నారు. ఇప్పుడున్న ఈ భూముల్లో సంవత్సరానికి రెండు, మూడు పంటలు పండించి, భార్యా పిల్లలతో జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం మా యందు దయ తలచి మా భూములు నుండి కాలువను తీసుకెళ్లొద్దని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. ఒకవేళ బలవంతంగా మా వ్యవసాయ భూముల నుండి కాలువను తీసుకెళ్లినట్లయితే మా కుటుంబాలకు చావే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతులు శ్రీరామ్ శెట్టి మహేష్, సానిక రాములు, జూకంటి నారాయణ, బెల్లపురి రాములు, బెల్లపురి ప్రభాకర్, వల్లాల రాజు, బెల్లపురి కొమరయ్య, సానిక బీరప్ప, సానిక లక్ష్మణ్, పెండ్యాల సోమయ్య, టిఆర్పి జనగామ జిల్లా నాయకులు మంద దిలీప్, గండి ప్రవీణ్, గాడిపల్లి యాకన్న తదితరులు పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి

## బీరు సీసాతో చంపుతామని బెదిరించి దొంగతనం

**బాలిక ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో సంఘటన**

**వివరాలు వెల్లడించిన జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (నమస్తే ఉదయం) : జిల్లాలోని జనగామ మండలం చౌడారం గ్రామంలో వి.నరసింహా ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ.22 వేల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన గురువారం జరిగింది. జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ మండలం చౌడారం గ్రామంలో వి.నరసింహా ఆయన భార్య ఇద్దరు కలిసి బంధువుల ఊళ్లో శుభ కార్యానికి వెళ్లారు. ఈ సమయంలో వారి కుమార్తె ఒక్కతే ఇంట్లో ఉన్నదని అది గమనించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బ్లాక్ డ్రెస్ ధరించి ముఖానికి మాస్కులు వేసుకొని ఇంట్లోకి చొరబడి ఆ అమ్మాయిని బీరు సీసాతో చంపుతామని బెదిరించి బీరువాలో ఉన్న రూ.22 వేల నగదును తీసుకొని పరారయ్యారని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. సీఐ వెంట ఎస్సై భరత్ ఉన్నారు.

# దేశ సేవలో యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు భాగస్వాములు కావాలి

## ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్






యువ వ్యవసాయ శాస్త్రవేత్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఐ సీ ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్.. సమావేశంలో పాల్గొన్న యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు

బుద్వేల్, అక్టోబరు 16 (నమస్తే ఉదయం) : దేశానికి సేవ చేయడానికి యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు నిబద్ధత తో ముందుకు సాగాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో మూడు నెలల పాటు యువ వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ (ఫోకార్స్) ను నిర్వహించారు. ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్ మాట్లాడుతూ, యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ ఆలోచనలను, పరిశోధనలను దేశంలో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగం సంక్షేమం కోసం చేపట్టాలన్నారు. సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటు ముందుకు సాగాలన్నారు. 2050 నాటికి భారత దేశాన్ని ప్రపం చదేశాలలో వ్యవసాయ రంగంలో అగ్రగామి గా తీర్చిదిద్దడానికి యువ శాస్త్రవేత్తలు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. శిక్షణ లో పాల్గొన్న వారికి ఏడు రాష్ట్రాలలో గల 80 కృషి విజ్ఞాన కేంద్రాలలో క్షేత్ర స్థాయి శిక్షణ ను ఇప్పించడం జరిగిందన్నారు. నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ, వినూత్న పరిశోధనల ద్వారా భారత వ్యవసాయ రంగంలో మార్గదర్శకులుగా య వ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉ ండాలన్నారు. ఈ శిక్షణలో 21 రాష్ట్రాలకు చెందిన 105 మంది య వ వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారన్నారు. వారిని దేశంలోని ఐసీఏఆర్ సంస్థలలో నియమిం చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కోర్సు కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్ వెంకట కుమార్, డాక్టర్ ఉమేశ్ ఉదేదమణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధనల కోసం కాన్సెప్ట్ నోట్ గ్యాలరీ, వ్యవసాయంలో స్వదేశీ శాస్త్ర సంపద, 114వ ఫోకార్స్ సావనీర్లను ముఖ్య అతిథిలు డాక్టర్ మంగీలాల్ జాట్ అవిష్కరించారు.



# బీసీ రిజర్వేషన్ మీద దొంగ నాటకాలు ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ..

## సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిది..

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపిన తెలంగాణ ముఖ్యమంత్రి

బీసీ లకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులను ముఖ్యమంత్రి అవగాహనలేమి వలన బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. గురువారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత బీసీల పేరుతో డ్రామాలు చేస్తూ ముస్లిం బీసీలు, హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్టు చేసింద్రని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాలరాసి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ చేశానని చెప్పుకుంటూ డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే, రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే, బీసీలకు 42% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేసి..మళ్ళీ దింట్లో లోసగులను అడ్డం పెట్టుకుని రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్టు లో పిటిషన్ వేయించి ఎలాగైనా ఈ హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసి మళ్ళీ బీసీ సంఘాలను మభ్యపెట్టడానికి సుప్రీంకోర్టు వెళ్తున్నట్టు నటిస్తూ అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా ఈ రోజు వ్యతిరేకంగా వస్తే దాన్ని చూయించి...మా ప్రయత్నం మేము చేస్తున్నాం దీనికి కారణం బీజేపీ అంటూ కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణ చేసి చేతులు దులుపుకోవొచ్చు అనుకున్న నీకు ప్రజాక్షేత్రంలో ఇదే తెలంగాణ లో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రోబోయే స్థానిక ఎన్నికల్లో బొందపెట్టాలని బీసీ లకు అండగా ఉండాలని తెలంగాణ భవిష్యత్ ముఖ్యమంత్రి బీసీలనే చేస్తామన్న బీజేపీ పార్టీకి అండగా నిలిచి బీసీ హక్కులను కాపాడుకుందాం గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీని గెలిపిద్దాం అని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు..పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ మెంబర్ బండల వేంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, %ఎన%. రెడ్డి, శ్యాం రావ్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పాపి రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

# బీసీలు తలపెట్టిన బందును విజయవంతం చేయాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 16 ( నమస్తే ఉదయం ) ఘట్కేసర్ మండల పరిధిలోని చౌదరి గూడ కు చెందిన కురుపాల విజయ్ కుమార్ బీసీ జేఏసీ ఘట్కేసర్ మండలం కన్వీనర్ గా నియమితులయ్యారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం జనాభా ప్రాతిపదికన బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. తనపై నమ్మకంతో బీసీ జేఏసీ ఘట్కేసర్ మండల కన్వీనర్ గా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 18 న తలపెట్టిన బందును విజయవంతం చేయాలని ఆయన మండల నాయకులను కోరారు.



అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ

# అవినీతి రాజకీయాన్ని ఎండ కట్టాలి


మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపాలిటీ): దేశంలో జరుగుతున్న అవినీతి రాజకీయాలను ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు అన్నారు. గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పోచారం మున్సిపాలిటీలోని నారపల్లిలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు ఆధ్వర్యంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు ఓటు పై చూరి లో సంతకాల సేకరణ చేపట్టామని చెప్పారు. అందులో భాగంగానే నారపల్లి లో ఇంటింటికి తిరిగి సొంత గ్రామాలను సేకరిస్తున్నామని అన్నారు. మహిళా చైతన్యంతోనే ఓటు చోరీ ని నివారిస్తామని ఆమె తెలిపారు.



కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.

# చిన్నారుల రక్షణకు కిడ్స్ ప్లే స్కూల్స్ ఎంతో ఉపయోగం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ మున్సిపల్ ) అక్టోబర్ 16 ( నమస్తే ఉదయం ) చిన్నారుల రక్షణకు కిడ్స్ ప్లే స్కూల్ ఎంతో ఉపయోగపడతాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ పర్ది లోతుకుంట సరస్వతీ సరస్వతి నగర్‌లోవావ్ కిడ్స్ ప్లే స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు నిర్వాహకులు వివేక్ తో కలిసి కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ వావ్ కిడ్స్ ప్లే స్కూల్ చిన్నపిల్లలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. పిల్లలకు అక్షరమాల కార్టూన్స్ అన్ని రకాల ఆట వస్తువులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, మనోహర్ రావు, బాలకిషన్ రావు, శ్రీనివాస్ రావు, రాఘవేంద్రరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో బిజెపి పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.

# జవహర్ నగర్‌లో పేదల ఇండ్లను కూల్చడం వెంటనే ఆపాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్ మున్సిపల్) అక్టోబర్ 16 (ప్రభాకర్ ఉదయం) జోహార్ నగర్ లో బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ లో పేదల ఇండ్లను కూల్చవద్దని అన్నారు. జవహర్ నగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా 20 సంవత్సరాలు కొనసాగిందన్నారు. 5 సంవత్సరాలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తుందన్నారు. ఇంటి పన్ను, విద్యుత్ బిల్లు, నీటి బిల్లు లు ప్రజలు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. సుమారు 100 కు పైగా కాలనీ ఏర్పాటు కాకుండా 3 లక్షల వరకు జనాభా ఉన్నదన్నారు. జవహర్ నగర్ ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ప్రజలు భద్రతభావం లోనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇంటి నిర్మాణాలకు అనుమతులను ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా ఉంటూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, జోహార్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, బిజెపి కార్యదర్శులు నవీన్ కురుమ, ఓరుగంటి లత, బీజేవైఎం ఉపాధ్యక్షులు శశాంక్ సింగ్, రాహుల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి, కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ , పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లు బీసీల వాటా బీసీలకే ఇవ్వాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ మున్సిపాలిటీ) అక్టోబర్ 16 (నమస్తే ఉదయం) గురువారం అల్వాల్ మీసేవ వద్ద ఈరోజు తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో 42% శాంతం బీసీ లకు న్యాయం జరగాలని నిరసన తెలిపారు. ఈనెల తలపెట్టిన బంద్ విజవంతం చేయాలనీ జన సమితి పార్టీ తో పాటు తెలంగాణ ఉదమకారుల బీసీ నాయకులు బంద్ విజయవంతం చేయాలనీ ప్రజలకు విద్యార్థులకు, వ్యాపారులకు, పాఠశాలలకు, విద్య సంస్థ లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. దయాకర్, జిల్లా నాయకులు రెడ్డెపల్లీ శ్రీనివాస్, జె. రవికుమార్, సతీష్ కుమార్, రమేష్ తెలంగాణ ఉద్యమం కారుల ఫోరమ్ మల్కాజిగిరి అధ్యక్షులు పుట్నాల కృష్ణ, డోలి సుధీర్, బీసీ నాయకులు సురేషకుమార్, వెంకటేష్ రాజు, గిరిబాబు, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం నాయకులు మానాజీపేట రమేష్ గౌడ్

# శివరాంపల్లి బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం నాయకులు

బుద్వేల్, అక్టోబరు 16 (నమస్తే ఉదయం) : శివరాంపల్లి లోని బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేశ్ గౌడ్ సందర్శించారు. హాస్టల్ లో ఉన్న పరిస్థితులను విద్యార్థులను అడగి తెలుసుకున్నారు. మెను ప్రకారం హాస్టల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన గుడ్డు, రాగి జావ, మజ్జిగ ఇవ్వడం లేదని ఈ సందర్భంగా విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కో విద్యార్థికి 100 గ్రాముల చికెన్ ఇవ్వాల్సి ఉండగా 70 గ్రాముల చికెన్ మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. వార్డెన్ వారానికి రెండు రోజులు మాత్రమే వస్తున్నారని విద్యార్థులు మానాజీపేట్ రమేశ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రమేశ్ గౌడ్ మాట్లాడుతూ. హాస్టల్ విద్యార్థులకు కడుపునిండ భోజనం పెట్టని హాస్టల్ వార్డెన్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 48 గంటలలోపు వార్డెన్ ను సస్పెండ్ చేయకపోతే తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. హాస్టల్ ను సందర్శించిన వారిలో సంఘం రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




బెస్ట్ టీచర్ అవార్డు లు అందుకున్న ఉపాధ్యాయులు

# బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

బుద్వేల్, అక్టోబరు 16 (నమస్తే ఉదయం) : మాజీ రాష్ట్రపతి, మిస్సెల్ శాస్త్రవేత్త డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలామ్ 94వ జయంతి సందర్భంగా బుధవారం సాయంత్రం రవీంద్రభారతి లో లీడ్ ఇం డియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ స్టూడెంట్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ మ ండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్నారు. అవార్డు అందుకున్న వారిలో రాజేంద్రనగర్ మండలానికి చెందిన పి.జగన్మోహన్ రెడ్డి (స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్), ఎం. ప్రభాకర చారి( శ్రీ గాయత్రీ హై స్కూల్), డాక్టర్ ఎం.సంజీవ (న్యూ బ్రిలియంట్ హై స్కూల్), బి. భాస్కర్ (భానోదయ హై స్కూల్), ఎస్ఆర్ రజనీకాంత్ ( రవి బ్రిలియంట్ హై స్కూల్), ఎ. యాదగిరి ( భవానీ హై స్కూల్ ) ఏపి చారి ( శ్రీ సాయి గ్రామర్ హై స్కూల్) తదితరులున్నారు.



హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డులో బొలెరో వాహనాన్ని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు

# హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డులో బొలెరో వాహనాన్ని ఢీ కొన్న ప్రైవేటు బస్సు

బుద్వేల్, అక్టోబరు 16 (నమస్తే ఉదయం) హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు లో ట్రావెల్ బస్సు టైర్ బరస్ట్ అయి రోడ్డు కు అవతలి వైపు వెళ్లి బొలెరో వాహనానికి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో, బొలెరో వాహనంలో ప్రయాణం చేస్తున్న తొమ్మిది మంది కి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి... నాగ్ పూర్ నుంచి వస్తున్న ఏఆర్01 జే 6035 నెంబర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం ఉదయం 9:45 నిమిషాలకు గచ్చిబౌళి నుంచి శంషాబాద్ వైపు వెళ్తుంది. ఆ బస్సు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు రాగానే బస్సు టైర్ బరస్ట్ అయ్యింది. వేగంలో ఉన్న బస్సు రోడ్డుకు అవతలి వైపు శంషాబాద్ నుంచి గచ్చిబౌళి వైపు వెళ్లి అటుగా వెళుతున్న బొలెరో వాహనాన్ని వెనుకాల నుంచి ఢీ కొట్టింది. సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి తీయించారు. కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బుద్వేల్‌లో నిర్వహించే సదర్‌కు రండి



బుద్వేల్, అక్టోబరు 16 (నమస్తే ఉ దయం) : ఈ నెల 21న రాత్రి 9గంటలకు బుద్వేల్ శివాలయ 0 ఆవరణలో యాదవ సదర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహ సభరాజేంద్రనగర్ సర్కిల్ ఉ పాధ్యక్షులు మజ్జిగ నరేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రావాలని కోరుతు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. బుద్వేల్, భాగవతిగూడ, శ్రీ క్రిష్ణ కాలనీ, సాయి క్రిష్ణ కాలనీ ప్రాంతాలకు చెందిన యాదవ సోదరులు ఈ సదర్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733